విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 11 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించాలి

బ్యాంకు అధికారుల సమీక్షలో కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రతి గ్రామంలో రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను తరచూ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 మార్చి 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,988 కోట్లకు గాను.. రూ.30,975.15 కోట్ల రుణాలు మంజూరు చేసి 172.19 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.20,591.18 కోట్లగా నిర్ణయించగా ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలకు సంబంధించి ఖరీఫ్‌లో రూ.3900.40 కోట్ల లక్ష్యానికి గాను, 2024 జూన్ 30వ తేదీ నాటికి రూ.2,368.97 కోట్ల రుణాలను అందజేసి 60.73 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 32,657 స్వయం సహాయక సంఘాలకు 1671.03 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2024 జూన్ 30వ తేదీ నాటికి 7982 స్వయం సహాయక సంఘాలకు 616.19 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు చేసి 24.44 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 1485 స్వయం సహాయక సంఘాలకు 5940 కోట్ల రూపాయాల రుణాలు మంజూరు లక్ష్యం కాగా, 2024 జూన్ 30వ తేదీ నాటికి 430 స్వయం సహాయక సంఘాలకు 5555.65 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు : కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఒంగోలు ఆర్టీసీ డిపో ఎదురుగా ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు ఇన్సాఫ్ ఆవాజ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు సిఐటియు ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ధర్నాను ఉద్దేశించి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశాఖ ఉక్కును కారు చౌకగా ప్రైవేట్ వారికి కట్టపెట్టేందుకు కృతనిచ్చేయంతో కేంద్ర ప్రభుత్వం అడుగేస్తుందన్నారు. ఫ్యాక్టరీ కి కావలసిన ముడిసరకు అందకుండా చేసినందున ఫ్యాక్టరీలో మూడు ఫర్నేస్ బదులు ఒక్క ఫర్నిస్ మాత్రమే పనిచేస్తున్నందున రోజుకు సుమారు 15 కోట్ల రూపాయలు నష్టం వస్తుందని ఈ రకంగా సాలీనా 5400 కోట్లు అప్పు చూపించి మూసి వేయ చూస్తున్నా దని తెలిపారు. నోటితో మాట్లాడుతూనే నోసలతో వెక్కిరించినట్లు ప్రైవేటుపరం చేయబోమని ఉక్కు మంత్రికుమార స్వామి ప్రకటిస్తున్నారు. రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏకైక పెద్ద పరిశ్రమ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవమన్నారు. సిఐటియు అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ఇచ్చిన హామీల మేరకు ఉక్కు ఫ్యాక్టరీని కాపాడ వలసిన బాధ్యత రాష్ట్ర తెలుగుదేశం - మిగతా 2 లో

నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

భట్టిప్రోలు మండలం అద్దేపల్లి వద్ద వర్షాలకు మునిగిపోయిన వరి పంటలను పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ 2లో

రోడ్లపై తిరిగితే ఎలా..

వాహనదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఒంగోలు నగరంలో రోడ్లపై సంచరిస్తున్న 52 ఆవులను నగరపాలక సంస్థ సిబ్బంది మంగళవారం సంతపేటలోని బందీల దొడ్డికి తరలించారు. రూ.1000 అపరాధ రుసుము చెల్లించి యాజమానులు తీసుకువెళ్ల వచ్చునని ట్రాఫిక్ సీఐ పాండురంగారావు తెలిపారు.

-విశాలాంధ్ర, ఒంగోలు

'విశాఖ ఉక్కు' ప్రైవేటీకరణ వద్దు

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్
- బాపట్ల, చీరాల, అద్దంకిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు

బాపట్ల పట్టణంలో రాస్తోరోకో చేస్తున్న
జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర - బాపట్ల : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ నిర్ణయం విమరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బాపట్ల జిల్లాలోని అద్దంకి, చీరాల, బాపట్ల పట్టణాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు, మానవహారాలు చేపట్టారు. ఈ సందర్భంగా బత్తుల శామ్యూల్ మాట్లాడుతూ 1966 నుంచి కార్మికులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలందరూ అనేక ఉద్యమాల ద్వారా విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాడి సుమారు 32 మంది అసువులు బాసి విశాఖ ఉక్కు పరిశ్రమను సాధించుకున్నారన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరించాలనే దుష్ట ఆలోచన మానుకోవాలని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమ భారతదేశంలో అతి పెద్ద కర్మగారం కానీ కేంద్ర ప్రభుత్వం ఈ విశాఖ స్టీల్ ని ప్రైవేట్ వ్యక్తులకు, కారు చౌకగా అమ్మాలని ప్రయత్నం చేస్తుంటే, అక్కడ ఉన్న వేలాది మంది కార్మికులు గత 1400 రోజుల నుంచి ఐక్య ఉద్యమం చేస్తున్నారన్నారు. ఆనాడు సాధించుకున్న మిగతా 2 లో ...

చీరాల పట్టణంలో బాసి పైడయ్య ఆధ్వర్యంలో రాస్తోరోకో చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

పీఏసీ సమీక్షలో మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఢిల్లీలోని పార్లమెంట్ హాల్‌లో ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో 'జాతీయ గ్రామీణ తాగునీటి (జల జీవన్ మిషన్)' అంశంపై సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

వినాయకుని లడ్డు దక్కించుకున్న ఎంపీటీసీ ఉడుముల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల కేంద్రంలోని హనుమంతునిపాడు గ్రామంలో సోమవారం వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకుని లడ్డును వేలం పాటలో 75,000/-రూపాయలకు స్థానికి ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి కైవసం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల పాటు ఈ సంవత్సరం కూడా వరసగా వేలం పాటలో లడ్డు దక్కించున్న సందర్భంగా ఎంపీటీసీని గ్రామస్తులు, కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్వ విఘ్నాలు తొలగి ఆస్వామి వారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని అయన ఆకాంక్షించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట :

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్ అన్నారు. బేస్తవారపేట పంచాయతీలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కుంటున్నట్లు తెలిపారు. దోమల పెరుగుదలకు అవకాశం వున్న నిల్వ వున్న నీటిని పడవేయించారు. ఖాళీ ప్రదేశాల్లోని మురుగుపై ఆయిల్ బాల్స్ చల్లించారు. కార్యక్రమంలో సిహెచ్వో హబీబ్ ఖాన్, హెచ్ వీ కళావతి, ఏఎన్ఎం మాధవి, ఎంఎల్ హెచ్‌పి ప్రతిమ, హెల్త్ అసిస్టెంట్ అబ్దుల్లా, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానిదే అన్నారు. ఏఐఎఫ్‌టియు నాయకులు ఎంఎస్‌సాయి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన దురాలోచన మానుకొని ఫ్యాక్టరీని సెయిల్‌లో విలీనం చేసినంత వరకు పోరాడుతామన్నారు. ఐఎఫ్‌టియు నాయకులు మోహన్, ఏఐటీయుసి జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, రైతు సంఘాల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు. పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు. రైతు సంఘం నాయకులు. వీరారెడ్డి, ముఠా కార్మిక సంఘం నాయకులు. శుబాన్ నాయుడు. వెంకటేశ్వర్లు.. ఎలక్ట్రికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకుడు హనుమంతరావు మారుతి మొదలగువారు ప్రసంగించారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

పెదలంకలో వరదల వల్ల పసుపు పంట కోల్పోయిన రైతు దంపతులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ

భట్టిప్రోలు జగనన్న కాలనీలో నిలిచిన వర్షపు నీటిలో సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ

- **ఎకరాకు రూ.లక్ష పరిహారం అందించాలి**
- **బ్యాంకు రుణాలు రద్దు చేయాలి**
- **డ్రైనేజీలను ఆధునీకరించాలి**
- **కృష్ణానదికి గండ్లు పడే ప్రదేశాల్లో శాశ్వత పరిష్కారం చేయాలి**
- **ముందస్తు జాగ్రత్తలు లేకపోవటం వల్లే తీవ్ర నష్టం**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ**

విశాలాంధ్ర - కొల్లూరు :

వరదలు, వర్షాల కారణంగా కృష్ణా తీర ప్రాంత రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. మంగళవారం ఆయన కొల్లూరు మండలపరిధిలోని పెదలంక, చింతర్లంక, ఆవులవారిపాలెం, పెసర్లంక, భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లి, కనగాల ప్రాంతాలలో వాటిల్లిన పంట నష్టాన్ని, వరదల్లో మునిగిపోయిన గృహాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన నష్టపోయిన పంటలను పరిశీలించి రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల పరిధిలో వరదల కారణంగా వేలాది ఎకరాలలోని వాణిజ్య పంటలైన పసుపు, కంద, అరటి, తమలపాకు, బొప్పాయి, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులకు కోలుకోలేని నష్టం వాటిల్లడం పట్ల ఆయన విచారం వ్యక్తంచేశారు. పెదలంక వద్ద పసుపు, దొండ, అరటి, కంద వరద నీటిలో మునిగి కుళ్లిపోయి పనికిరాకుండా పోయిన పంటలను ఆయన పరిశీలించి వృద్ధ రైతు తోట లక్ష్మీనారాయణ కుటుంబాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదలు, వర్షాలు వల్ల పంటలు నష్టపోయిన రైతులను తక్షణం ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాణిజ్య పంటలు సాగు చేసిన లంక గ్రామాల రైతులకు పెట్టుబడులు భారీగా అయిన నేపథ్యంలో ఒక్కో ఎకరాకు రూ. లక్ష పరిహారం కింద ప్రభుత్వం అందజేయాలన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న ఖరీఫ్ సాగైన వరి రైతులకు సైతం ప్రభుత్వం పంట నష్ట నమోదు చేసి పరిహారం అందజేసి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలవాలన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించక ప్రతి ఏటా నష్టాలు చవిచూస్తున్న రైతాంగానికి ఈఏడాది ప్రకృతి విపత్తుల రూపంలో ఆధిలోనే పంట నష్టం వాటిల్లడంతో వారికి కోలుకోలేని దెబ్బతగిలినట్లయ్యిందన్నారు. గృహాలు నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే పక్కా భవనాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పశువులకు మేత దొరకని పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో పశు గ్రాసం సరఫరా చేయడంతోపాటు, పశువులకు అవసరమైన ధాణాను పశుపోషకులకు వెంటనే ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు లేకపోవటం వల్లే తీరని నష్టం వాటిల్లివదన్నారు.

డ్రైనేజీ కాలువలు ఆదునీకరించి కృష్ణానదికి గండ్లు పడే ప్రదేశంలో శాశ్విత పరిష్కారం చూపాలన్నారు. ప్రతి ఏటా ప్రభుత్వాలు ప్రజలు, రైతులకు నష్టం జరిగిన తరువాత మాత్రమే స్పందిస్తున్నారని ఆకుల కాలాక చేతులు పట్టుకుంటే ఏం ఉపయోగం ఉండదన్నారు.

ముందస్తు కార్యచరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన రైతులను షరతులు లేకుండా నిష్పక్షపాతంగా ప్రభుత్వం సాయం అందించాలన్నారు. అధికారుల, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా మేల్కోని లంక గ్రామాల ప్రజల సమస్యల శాశ్విత పరిష్కారం కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియజకవర్గ సీపీఐ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఏఐవైఎస్ నాయకులు అమరేశ్వర్, విష్ణుమొలకల శ్రీను, లంక గ్రామాల రైతులు పాల్గొన్నారు.

గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ప్రతి గర్భవతి కాన్పు అయ్యే వరకు రక్త హీనత లేకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధి కారి బి.మధు శంకర్ అన్నారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 30 మంది గర్భవతులకు సీమంతం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గర్భవతులకు రక్తహీనత ఉన్నట్లయితే కాన్పు కష్టంగా అవుతుందని, పుట్టబోయే బిడ్డ సైతం బలహీనంగా లోపాలతో పుట్టే అవకాశం ఉందని అన్నారు. గర్భవతులు, బాలింతలు రక్తం పెరిగేందుకు గోంగూర, నిమ్మ వంటి వాటిలో ఐరన్, విటమిన్ సి ఉంటుందని, ఇవి క్రమం తప్పకుండా తీసుకున్నట్లయితే రక్తం బాగా పెరుగుతుందని అన్నారు. దర్శి ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ భారతి మాట్లాడుతూ ఈనెల చివరి వరకు గర్భవతులకు బాలింతలకు రక్తహీనత పై ప్రచారం చేసి మాతృ మరణాలు, శిశు మరణాలు లేకుండా దీని లక్ష్యం అన్నారు. మంచి బలమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి వెంకటరావు, హెల్త్‌ఎడ్యుకేటర్ కేఏ రాజు, హెల్త్ సూపర్వైజర్ కే అంజమ్మ, సిహెచ్ నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ కె ఆనందబాబు, అంగన్వాడి సూపర్వైజర్ బి యశోద, ఏఎన్ఎం బి అంజనిలత, తదితరులు పాల్గొన్నారు.

జీవో నంబర్ 85ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల విధులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు జీవో నెంబర్ 85ను వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. జీవో నెంబర్ 85 తో తమ వృత్తి ప్రగతికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. గత రెండు నెలలుగా జీవోను రద్దు చేయమని అధికారులకు, శాసనసభ్యులకు అర్జీలు సమర్పించినప్పటికీ ఎటువంటి సమాధానం లేదని వైద్యులు విచారం వ్యక్తం చేశారు. ఆందోళనను విడతలవారీగా చేయటానికి వైద్యులు సిద్ధమైనట్లు తెలిపారు.

ప్రతి రైతు 'ఈ-పంట' నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రతి ఒక్క రైతు తమ పంట పొలాలను ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి జవహర్లాల్ నాయక్ తెలిపారు. మంగళవారం దోర్నాల మండలంలోని కటాకనిపల్లి గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఖరీఫ్ 2024కు సంబందించిన ఈ పంట నమోదు ఈ నెల 15వ తేదీ ఈ పంట యాప్ నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీ.హెస్. ఏ.శ్వేత పాల్గొన్నారు.

'విశాఖ ఉక్కు' ప్రైవేటీకరణ వద్దు

(మొదటిపేజీ తరువాయి)

విశాఖ ఉక్కుని నేడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, జనసేన కూటమి ఆంధ్ర ప్రజలకు బాసటగా నిలిచి ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపి విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలని ఏఐటీయూసీ తరుపున కోరారు. భవిష్యత్తులో ఎన్ని ఉద్యమాలకైనా వెనకాడమని విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో సమర్ధవంతంగా నడిచేంత వరకు ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగే వరకు ఉద్యమాలు ఆగవన్నారు. ఏఐటియుసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీ కరించాలనే దుష్ట ఆలోచనలు మానుకోవాలన్నారు. జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా, బాపట్ల నియోజక వర్గ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, కర్లపాలెం మండల అధ్యక్షులు ఎస్ కే జిలాని, ఆటో సంఘ యూనియన్ నాయకులు ఎస్.కెషబ్బీర్, పెరలి శుభాని, సిమెంట్ వర్కర్స్ ముఠా యూనియన్ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- చీరాల నియోజకవర్గంలో

చీరాల నియోజకవర్గ పరిధిలో ఏఐటియుసి కార్యదర్శి బాసి పైడయ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. సిపిఐ సీనియర్ నాయకులు మేడా వెంకటరావు, భవన నిర్మాణ సంఘ చీరాల నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ ప్రకాష్ బాబు, ఎఐటియుసి అధ్యక్షులు ఏ.బాబురావు, రామేశ్వర్ కుమార్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై ముఠా కార్మికులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

ఉపాధ్యాయులకు ఆట విడుపు

విశాలాంధ్ర-దొనకొండ: ఉపాధ్యాయ దినోత్సవం మరియు స్వర్ణోత్సవాల సందర్భంగా యుటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు మంగళవారం నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ ఆట విడుపును ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. నిత్యం తరగతి గదిలో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులకు ఆట విడుపు లభించిందని, వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి ఈ ఆటలు ఉపయోగపడతాయంటూ ఎంపీపీ తెలిపారు. ప్రతిభ చూపిన ఉపాధ్యాయులు జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఆడనున్నట్లు యుటీఎఫ్ శాఖ తెలిపింది. కార్యక్రమంలో ఎంఈఓలు ఎన్.సాంబశివరావు, షేక్.అమీర్, ఉపాధ్యాయులు వి.రామాంజనేయులు, ఏ.ప్రభుదాసు, యం.వెంకటరెడ్డి, బి.అంజినాయక్, ఈ.రోశయ్య, పీడీలు కె.నరసింహారావు, కె.నాగరత్నం తదితరులున్నారు.

గులాబి రంగు పురుగును ముందస్తుగా నివారిద్దాం

విశాలాంధ్ర-దొనకొండ: ప్రత్తి పంటలో ముందస్తు చర్యలతో గులాబి పురుగును నివారిద్దామని దర్శి కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు డా.రమేష్ మరియు డా.వరప్రసాద్ తెలిపారు. మండలంలోని ఆరవల్లిపాడు, వద్దిపాడు గ్రామాల్లో రైతులు సాగు చేసిన ప్రత్తి పంటను వారు మంగళవారం పరిశీలించారు. మూడు రోజులు పరిశీలించి తల్లి రెక్కల పురుగులను గుర్తిస్తే ప్రొఫినోఫాస్ 400 గ్రా పిచికారి చేయాలన్నారు. కాయ రాలటం గుర్తిస్తే బొరాన్ పొడి పిచికారి చేయాలన్నారు. రసం పీల్చే తామర, పచ్చ దోమలను నివారణకు ఎసిఫెట్ పొడి 400 గ్రా పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ ఎన్.లక్ష్మీనారాయణ, సిబ్బంది ధనరాజ్, రమేష్ పాల్గొన్నారు.

15 లోపు 'ఈ - పంట' నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో ఖరీఫ్ సీజన్ 2024 సంవత్సరములో రైతులు సాగు చేసిన పంటలను ఈనెల 15వ తేదీ లోపు ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోవాలని, మండల వ్యవసాయ అధికారి కె.ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని వద్దిమడుగు గ్రామంలో ఈక్రాప్ పంట నమోదు కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. రైతులు తాము సాగు చేసిన పంటలను, వారి పొలం వద్దకి వెళ్లి పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట నమోదు తోపాటు ఈ కేవైసీ కూడా చేయించుకోవాలని కోరారు.

నూకసాని బాలాజీ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ పుట్టినరోజు వేడుకలు ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం బాలయ్య మరియు మండల ప్రధాన కార్యదర్శి గంధం గుర్నాథ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీకేక్ కట్ చేసి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం కేకు అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కమతం నాగిరెడ్డి మొగల్ మస్తాన్వలి పడమట గంగవరం మాజీ సర్పంచ్ దాసరి కొండలు మాజీ నీటి సంఘం అధ్యక్షులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు పడమట వీరాయపాలెం మాజీ సర్పంచ్ గణపతి శేషయ్య మక్కిన రోశయ్య బాల వెంకటేశ్వర్లు కొలిశెట్టి కాశీ విశ్వనాథరావు నబీ మస్తాన్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున వినాయక నిమజ్జన ఉత్సవాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ బత్తుల బాబూరావు సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండలంలోని చాలా గ్రామాల్లో 5 రోజుల్లో వినాయక నిమజ్జనం చేస్తారని తెలి సిందని, అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. కుంటలు, చెరువులు, కాలువలు, వంకలు, చెక్ డ్యాంల్లో వర్షపు నీరు చేరాయన్నారు. నిమజ్జనం సమయంలో కమిటీ వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సం ఘనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసు కోవాలన్నారు. మండపాల నుంచి విగ్రహాలను వాహనాల్లో తీసుకెళ్లే సమయంలో ట్రాక్టర్లపై వీధుల్లో వచ్చేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే ప్రమాదం ఉందని, గమనిస్తూ ముందుకు వెళ్లాల న్నారు. కుంటల వద్ద నిమజ్జనం చేసే సమయంలో నీరు ఏ స్థాయిలో ఉన్నాయి, ఎంత లోతు గుంతలు ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. మద్యం తాగి ట్రాక్టర్లు నడపవద్దని తగు జాగ్రత్తలు తీసుకుని నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని సూచించారు.

గణనాథుడి ఊరేగింపు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం గణనాథులకు విశేషంగా పూజ లు చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ముండ్లమూరు, ఉమామహేశ్వరపురం, పోలవరం, వేములు, పెద్దవులగల్లు, పులిపాడు, బసవాపురం గ్రామాలలోని భారీ వినాయక విగ్రహాలను ఊరేగించారు. ముండ్లమూరు వీధుల్లో మహిళలు, పురుషులు, యువత ఉత్సాహంగా గులాలు చల్లుకుంటూ ఆనందంతో ఊరేగింపులో పాల్గొన్నారు. నా ఊరే నా ఇల్లు ముండ్లమూరు ఆధ్వర్యంలో యువకులు మేళతాళాల మధ్య బాణాసంచా కాల్పులతో సందడి చేశారు. ముందుగా రామాలయం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువత ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వినాయక విగ్రహాలను చెరువులు, వాగులు, కాలువలలో నిమజ్జనం చేసే సమయములో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్ ఐ వై నాగరాజు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి మోడల్ స్కూల్ నందు చదువుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులు పబ్లిక్ పరీక్షల దృష్ట్యా మోడల్ స్కూల్ కి ప్రత్యేక బస్సులు నడపాలని విద్యా కమిటీ చైర్మన్ పందిటి మోహన్ ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం విద్యా కమిటీ తో కలిసి ఆర్టీసీ వారికి అర్జీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ అధ్యాపక బృందం ప్రత్యేక స్టడీ అవర్స్ ను సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నందున మోడల్ స్కూల్లో చదువుతున్న 10వ తరగతి ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు కనిగిరి కి వచ్చి వారి స్వగ్రాములకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేనందున వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన ప్రధానోపాధ్యా యులు, అధ్యాపకులు విద్యా కమిటీ దృష్టికి తీసుకురాగా ఉదయం 11 గంటలకు కనిగిరి డిపో మేనేజర్ సంప్రదించగా వారు పనిలో బిజీగా ఉన్నందున పేరెంట్ కమిటీ ఆఫీసులో ఉన్న రాణి మేడమ్ ని కలిసి అర్జీ అందజేసి సాయంత్రం ఐదు గంటలకు ప్రత్యేక బస్సును పదో తరగతి ఇంటర్నెట్ విద్యార్థులు 110 మంది ఉన్నందున వారికి బస్సు ఏర్పాటు చేయవలసిందిగా కోరాము అందుకు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిశీలించి ఏర్పాటు చేస్తామని తెలిపినారు . ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు ఆంధ్ర శ్రీనివాసులు, తాతపూడి జాన్సన్ సురేష్ సత్యం పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో ఘర్షణ

విచాలాంధ్ర-కురిచేడు : వినాయక చతుర్దశి పండుగ సందర్భంగా కొలువుదీరిన గణనాథులకు పూజ అనంతరం నిమజ్జనం కొరకు ఊరేగింపుకు బయలుదేరి జరుగుతున్న సమయములో ఉద్రిక్తతకు దారితీసి గాయాల పాలైన సంఘటన మండలంలోని దేకనముల గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారము సోమవారం రాత్రి గణనాథుని నిమజ్జన సమయములో ఊరేగింపుతో కార్యక్రమం జరుగుతున్న సమయంలో రోడ్డుపై ట్రాక్టర్ అడ్డుగా ఉందని నెపంతో టిడిపి వైసిపి పార్టీల మధ్య ఘర్షణకు జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్ళు ఇసురుకునేంతవరకు దారితీసింది. ఏకంగా గృహాలపై రాళ్లు విసరడంతో సుమారు 6 మందికి గాయాలయ్యాయి. స్థానిక ఎస్సై ఎం శివ త్రిపురాంతకం సిఐ ఎస్ సుబ్బారావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులు అదుపులోనికి తెచ్చారు. మరల మంగళవారం ఉదయం మరోసారి ఉద్రికతకు దారితీయగా పోలీసులు పూర్తిగా బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితులకు చక్క దిద్దు తున్నారు.

ఉపాధి కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే లక్ష్యమని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో జాబ్ మేళా ఏర్పాటు చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పనే తెలుగుదేశం పార్టీ ధ్యేయం అని అన్నారు. అందుకే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వగానే మొదటి సంతకం మెగా డిఎస్సి మీద చేసారన్నారు. యర్రగొండపాలెంలో కూడా బహుళజాతి కంపెనీలతో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జిల్లా అధికారులు, పలు కంపెనీల ప్రతినిధులు, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల సిబ్బంది, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

UNITY Small Finance Bank

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్‌హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400098

లాంఛనప్రాయ స్వాధీనత ప్రకటన
(స్థిర ఆస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/ హామీదారులకు కింద పేర్కొన్న తేదీలో డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పిలుపునివ్వడమైనది. రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు,2002 యొక్క నిబంధన 8తో చదివే పేర్కొన్న చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుఈ కింద పేర్కొన్న ఆస్తులను స్వాధీన పర్చుకోవడమైనదని రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా ఈ కింద వివరించిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) / సహ-రుణగ్రహీతలు/హామీదారులను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్-13, ఉప సెక్షన్ 8 యొక్క నిబంధనల్ని గమనించవలసిందిగా రుణగ్రహీత'లు/సహ-రుణగ్రహీత'లు/హామీదారులను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు/రుణఖా సంఖ్య	హామీగాపెట్టిన/ తనఖా పెట్టబడిన ఆస్తి(లు) వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
1. రాధాకృష్ణ ఐరన్ అండ్ సెంట్రింగ్ వర్క్స్ 2. రాధాకృష్ణ కట్టా 3. కట్టా ధనలక్ష్మి రుణఖాతా సంఖ్య: USFBVJWLOAN 000005008909 స్వాధీనత తేదీ: **06/09/2024**	బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా బాపట్ల (ఆర్.ఓ), బాపట్ల మండలం, ఏతేరు గ్రామ పంచాయతీ, ఏతేరు గ్రామంలో డి.నం.262/1ఎ4, అసెస్‌మెంట్ నం.218, 399 చదరపు అడుగుల ఎసిసి షీట్ ఇల్లుతో పాటు ఎసి 0.04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాలు స్థలం యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా పత్రం ప్రకారం) తూర్పు: దమ్ము మార్తానమ్మకు చెందిన ఆస్తి 62'; పడమర: జంగం నాగేశ్వరరావు మరియు దనుంజయ్‌కు చెందిన ఆస్తి-62'; ఉత్తరం: జంగం నాగేశ్వరరావుకు చెందిన ఆస్తి - 28'6", దక్షిణం: పంచాయతీ రోడ్డు-28'6". పై సరిహద్దుల పరిధిలో ఏసిసి షీట్ పైకప్పు ఇంటితో పాటు ఎసి. 0.04 సెంట్లు లేదా 193.6 చదరపు గజాలు లేదా 162.62 చదరపు మీటర్ల స్థలం	డిమాండ్ నోటీసు తేదీ: **16.05.2024** 13/05/2024 నాటికి రూ.21,35,552.86/- (ఇరవై ఒక్క లక్షల ముప్పై ఐదు వేల ఐదు వందల యాభైరెండు రూపాయల ఎనభైఆరు పైసలు మాత్రమే) + వర్తించబడు వడ్డీ మరియు ఇతర చార్జీలు
1.వీరబ్రహ్మయ్య డెయిరీ ఫామ్, 2. మర్రి వీరబ్రహ్మయ్య 3. మర్రి లావణ్య జ్యోతి. రుణఖాతా సంఖ్య: USFBVJWLOAN 000005007306 స్వాధీనత తేదీ: **06/09/2024**	బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల సబ్ జిల్లా నల్లమోతువారి పాలెం గ్రామ పంచాయతీ, కర్లపాలెం గ్రామం, డి.నం. 36, అసెస్‌మెంట్ నం. 424, డోర్ నం.1-329 ఆధారంగా ఎసిసి షీట్ పైకప్పు ఇల్లుతోపాటు 260.67 చదరపు గజాల స్థలం యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా పత్రం ప్రకారం) తూర్పు: నక్రావుల కోటంరాజు ఆస్తి 34'7" అ॥లు, పడమర: పంచాయతీ బజార్ 32'3" అ॥లు, ఉత్తరం: పంచాయతీ బజార్ 72 అ॥లు, దక్షిణం: పిన్నిబోయిన వెంకట సుబ్రహ్మణ్యం ఇంటి స్థలం-68'5 అ॥లు. ఈ సరిహద్దుల పరిధిలో 379 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో గల ఏసిసి షీట్ పైకప్పు ఇంటితో 260.67 చదరపు గజాలు లేదా 217.94 చదరపు మీటర్ల స్థలం.	డిమాండ్ నోటీసు తేదీ: **20.06.2024** 10/06/2024 నాటికి **15,68,268/-** (పదిహేను లక్షల అరవై ఎనిమిది వేల రెండువందల అరవైఎనిమిది రూపాయలు మాత్రమే) + వర్తించబడు వడ్డీ మరియు ఇతర చార్జీలు
1.నాగమణి జనరల్ స్టోర్స్, 2. వాకా నాగమణి, 2. వాకా కార్తీక్. రుణఖాతా సంఖ్య: USFBVJWLOAN 000005008771 స్వాధీనత తేదీ: **09/09/2024**	గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, సాలపాడు గ్రామ పంచాయతీ ఏరియా, శేకూరు గ్రామంలో డి.నం.834, అసెస్‌మెంట్ నం.1239, డోర్ నం.15-230 ఆధారంగా ఉన్న ఎసిసి షీట్ పైకప్పు ఇల్లుతో పాటు 145-2 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం యొక్క స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా పత్రం ప్రకారం) ఉత్తరం: పంచాయతీబజార్; దక్షిణం: సుద్దపల్లి చిట్టెమ్మ మిగిలిన స్థలం, తూర్పు: పంచాయతీ బజార్, పడమర: అంగన్‌వాడీ స్కూల్. ఈ సరిహద్దుల పరిధిలో ఎసిసి షీట్ పైకప్పు ఇల్లుతో పాటు 145-2 చదరపు గజాలు లేదా 121.40 చదరపు మీటర్ల స్థలం.	డిమాండ్ నోటీసు తేదీ: **16.05.2024** 11/05/2024 నాటికి **16,23,737.00/-** (పదహారు లక్షల ఇరవైమూడు వేల ఏడువందల ముప్పైఏడు రూపాయలు మాత్రమే) + వర్తించబడు వడ్డీ మరియు ఇతర చార్జీలు

తేదీ: 11/09/2024
ప్రదేశం: బాపట్ల । గుంటూరు (ఆంధ్రప్రదేశ్)

సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

అన్నదానాన్ని ప్రారంభించిన టీడీపీ నేత యారవ

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని పలు వినాయక విగ్రహాల మండపాల వద్ద మంగళవారం అన్నదానాలు పెంచారు. అంకాలమ్మ వీధిలో రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, భగత్ సింగ్ రోడ్ లో బోయల్ల నారాయణరెడ్డి, వైయస్సార్ రోడ్ లో పేరం భయపరెడ్డి, ఆధ్వర్యంలోన, సీతారాముని తోట, తూర్పు వీధి రామాలయం వద్ద, సత్రం వీధి, పోలేరమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆయా కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. ఎన్టీవోస్ కాలనీ మూడో లైన్ లో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి నేత యారవ శ్రీనివాసులు ప్రారంభించారు. మండల టిడిపి నాయకులు యారవ శ్రీనివాసులు రవి కళామందిర్, తూర్పు వీధి రామాలయం , ఎన్జీవో కాలనీ మూడవ లైన్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటి రెడ్డి, ఒంగోలు పార్లమెంటు టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, ఇస్కేంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, పోలక సుబ్బారెడ్డి, వసంత్, గోళ్ళ వీరబాబు, గుత్తి మహేష్, మండ్ల రమణయ్య, పోకా వినోద్,షేక్. అంజాద్, రసూల్,నెట్టూరి మహేష్ పాల్గొన్నారు.

అంకాలమ్మ వీధిలో అన్నదానం

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలోని అంకాలమ్మ వీధిలో ఆకుపాటి రమణయ్య ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం గత నాలుగు రోజుల భక్తులు విశేష పూజలు అందించారు. గాడ్ మహేంద్ర అన్నదానమునకు 50 వేల 116 రూపాయలు విరాళం అందజేశారు. మంగళవారం భక్తుడు ఏర్పాటు చేసిన అన్నదానంను రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ప్రారంభించారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ వరద 41వ డివిజన్ లో వరద ముంపు ప్రాంత ప్రజలకు సహాయ చర్యలు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. మంగళవారం పామూరు పట్టణ వ్యాపారస్తులు ప్రత్యేక వాహనంలో నిత్యవసర సరుకులు ను విజయవాడ తీసుకువెళ్లారు. వ్యాపారస్తుల సహకారంతో 19 రకాల నిత్యావసర సరుకులు ఉగ్ర నరసింహారెడ్డి చేపల మీదుగా వరద ప్రభావిత బాధితులకు పంపిణీ చేశారు.

వినాయకుని పూజల్లో ఉప సర్పంచ్ యాదాల

విశాలాంధ్ర-పామూరు : పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయకుని మండపాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ పాల్గొన్నారు. మంగళవారం తూర్పు వీధి రామాలయం వద్ద గల గణేష్ విగ్రహానికి వెంకట సాయి కిరణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ కమిటీ నిర్వాహకులు సాయి కిరణ్ ను శాలవ తో సత్కరించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పామూరు : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం అందించి ఇంటింటా వెలుగులు నింపాలని అంగన్వాడీ పామూరు సెక్టార్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు. పట్టణంలోని నాలుగవ సచివాలయం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న పద్మజ మాట్లాడుతూ ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. బాలింతలు సైతం సమతులిత పౌష్టికాహారం తీసుకోవడం వాళ్ళ చంటి బిడ్డలకు తల్లి పాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకొని లబ్ధిదారులు రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాలని పిలుపునిచ్చారు. ఆకుకూరలతో పాటు, బొప్పాయి లాంటి పండ్లు తీసుకోవడం వల్ల కంటిచూపు మెరుగు పడుతోందని, ప్రజలు ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తద్వారా వ్యాధులు సోకె అవకాశాలు చాల తక్కువని తెలిపారు. పుట్టిన బిడ్డకు ముర్రు పలు అమృతం తో సమానమని, బాలింతలు పిల్లలను ఆరోగ్యంగా పెంచుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన గర్భిణీలు, బాలింతలతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు, షేక్ రమీజాబీ,టీ రామసుబ్బులు,షేక్ రూహి,షేక్ మెహరాజ్, వాణి, మహిళా పోలీసులు అనూష, గాయత్రీ పాల్గొన్నారు.

నేడు పామూరులో వినాయకుడి నిమజ్జనం

సిద్ధమవుతున్న గణపయ్యలు

విశాలాంధ్ర-పామూరు : వినాయక చవితి సందర్భంగా మండపాల్లో కొలువు దీరిన బొజ్జ గణపయ్యలకు నేడు పట్టణంలోని పాత చెరువులో నిమజ్జనం చేయుటకు అంతా సిద్ధమైంది. గత నాలుగు రోజులు నుండి మండపాల్లో పూలు, పండ్లు, పలహారాలతో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ప్రతిరోజు మండపాల వద్ద సాంస్కృతి కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. ఐదో రోజైన బుధవారం పట్టణంలోని అన్ని గణేష్ విగ్రహాలు ఊరేగింపుగా మేళ, తాళాలు, యువకుల కేరింతలతో గులాములు చల్లుకుంటూ కనిగిరి రోడ్డులోని పాత చెరువులో నిమజ్జనం వైభవముగా నిర్వహించుటకు ఏర్పాట్లు ఆయా మండపాల కమిటీలు చేస్తున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో మండపాల కమిటీలతో సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానందరెడ్డితో కలిసి పరిశీలించి నిమజ్జనానికి అనువైన ప్రదేశమును నిర్ణయించారు.

ఆహారాన్ని తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి

జనరల్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ రాజీవ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం ఉన్న వారు ఆహారాన్ని తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసు కుంటే మంచిదని జనరల్ ఫిజిషియన్ అండ్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ రాజీవ్ బొర్రెడ్డి అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మధుమేహం, థైరాయిడ్, బీపీ సమస్యలు'పై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ శారీరక శ్రమ లేకం డా.. అనారోగ్యపు ఆహారపు అల వాట్లు.. మానసిక ఒత్తిడులు.. టెన్షన్ వలన నేటి తరంలో 20 సంవత్స రాలు వయస్సు నుంచే మధుమేహ బారినపడుతున్నారని అన్నారు. సాధా రణంగా ప్రతి ఆహార పదార్థంలో గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుందని, తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని తీసుకుంటే రక్తంలో చక్కెర శాతం నియంత్రణలో ఉంటుంద న్నారు. షుగర్ వ్యాధి ఉన్న వాళ్లు ఆరెంజ్, బొప్పాయి, జామ, దానిమ్మ లాంటి పండ్లు తీసుకుంటే మంచిం దని అన్నారు. సపోట, మామిడి, బత్తాయి, అరటి, సీతాఫలం లాంటి పండ్లు తీసుకోరాదన్నారు. స్వీట్స్ లో ఎక్కువ చక్కెర ఉంటుందని, ఈ నేప థ్యంలో వాటికి దూరంగా ఉండాలని సూచించారు. కావాలను కుంటే షుగర్ ఫ్రీతో చేసిన స్వీట్స్ ను అప్పుడ ప్పుడు తీసుకోవచ్చని తెలిపారు. రక్తంలో చక్కెర శాతం నియంత్రణ కాక పోతే ఇన్సులిన్ ఇంజెక్షన్ రూపంలో ఇస్తారని పేర్కొన్నారు. ఈ ఆరోగ్య సభకు టీవీ సాయిరాం కో-ఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ ఆరోగ్య సభలో కొండా శివరామిరెడ్డి పాల్గొన్నారు.

విజయవాడ వరదబాధితులకు ఎమ్మెల్యే జీవీ విరాళం

విశాలాంధ్ర-వినుకొండ: విజయవాడ వరదబాధితుల సహా యార్థం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళం ప్రక టించారు. శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా సీఎం చంద్రబాబును కలిసి రూ.25 లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. మంగళ వారం బొల్లాపల్లి మండల టీడీపీ నాయకులు విరాళాలు సేకరించి నిత్యావసర సరుకులు కొనుగోలు చేశారు. సరుకుల వాహనాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు జెండా ఊపి ప్రారంభిం చారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుంచి వాహనాలను విజయవాడకు పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ విజయవాడ వరద విలయం, బాధితుల దయనీయ పరిస్థితులు తన మనసును ఎంతో కలిచి వేశాయన్నారు. అందుకే వారికి తనవంతు చేతనైన సాయం చేయాలని రూ. 25 లక్షల రూపాయలు విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమ యంలో బొల్లాపల్లి, మూగచింతలపాలెం, మాలపాడు, గంగులపాలెం గ్రామాల నుంచి విరాళాలు సేకరించి విజయవాడ వరద ముంపునకు గురై నష్టపోయిన బాధితు లను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయ మన్నారు. విరాళాలు సేకరించి 40 క్వింటాళ్ల బియ్యం, కందిపప్పు, పామాయిల్ ను బాధితుల కోసం పంపార న్నారు. విరాళాలు సేకరించిన బొల్లాపల్లి కోటేశ్వరరావు, సుభాని, జానీబాషా, మన్నెయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, షేక్ మౌలాలి, రంగయ్య, తదితరులను అభినం దించారు. వరద బాధితులను ఆదుకోవడానికి సహాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరెకట్ల వాసుదేవరెడ్డి, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిశెట్టి రంగయ్య, హనుమా నాయక్, బా రెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, రామచంద్రయ్య పాల్గొన్నారు.

ప్రజా దర్శకులు తాతినేని ప్రకాశరావు, కె.ప్రత్యేగాత్మల సంస్మరణ

విశాలాంధ్ర-తెనాలి : ప్రజా కళాకారులుగా పేదలపార్టీ కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరి విద్యార్థి యువజన శాంతిస్నేహ సంఘాల్లో పనిచేసిన గొప్ప దర్శ కులు తాతినేని ప్రకాశరావు - కె.ప్రత్యేగాత్మలను గుర్తు చేసుకోవడం మన విధ్యుక్త ధర్మమని వక్తలు వారికి జోహార్లర్పించారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ హాలులో మంగళవారం అమర కళాకారుల సంస్మరణలో భాగంగా మూడో రోజు వారి సంస్మరణ జరిగింది. సభకు గాయ కుడు, నటుడు, ఫొటోగ్రాఫర్ విజయసారథి అధ్యక్షత వహించారు. సీనియర్ నటుడు, దర్శకుడు చెన్నం సుబ్బా రావు తాతినేని ప్రకాశరావు జీవితవిశేషాలను వివరించారు. కృష్ణా జిల్లా వాసిగా అలనాడు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా చేరి గ్రామాలలో పార్టీ బలోపేతానికి నిరంతర కృషి చేసిన వ్యక్తి అన్నారు. పల్లెల్లో ప్రజాసమస్యలు తెలుసుకొని ఆ సమ స్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించారన్నారు. అదే రీతిలో ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామీణ ప్రాంతాల్లో నాటక సమాజాలను ఏర్పాటు చేసి వాడవాడల ప్రదర్శనలిచ్చి పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన వ్యక్తి తాతినేని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిషేధకాలంలో మద్రాసు చేరుకొని సినీరంగ ప్రవేశం చేశా రన్నారు. దర్శకునిగా పల్లెటూరు, చరణదాసి, ఇల్లరికం, నిరుపేదలు లాంటి ఎన్నో చిత్రాలకు దర్శకత్వం వహిచారని అయినా పార్టీ, ప్రజానాట్యమండలి కార్యక్రమాల్లో పాల్గొన్నారని చెప్పారు. చివరి దశ వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకునిగానే గడిపారని వారికి శ్రద్దాంజలి ఘటించారు. నటుడు విజయసారథి మాట్లాడుతూ దర్శకులు ప్రత్యగాత్మ జీవిత విశేషాలను వివరించారు. ప్రత్యగాత్మ చిన్నతనంలోనే విప్లవ వీరుల జీవితాలను తెలుసుకొని సోషలిస్టు భావాలపై మళ్ళి ప్రజా ప్రదర్శనలిచ్చారని, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నడిపిన ప్రజాశక్తి విలేకరిగా పనిచేశారన్నారు. పార్టీపై నిషేధకాలం లో మద్రాసు చేరుకొని సినీరంగ ప్రవేశం చేశారు. సినీ రంగంలో ఉన్న వామపక్ష భావజాలాన్ని వదులుకోక సిని మాల్లో కూడా ఆ అంశాలను చిత్రీకరించారన్నారు. మద్రాసులో మాదల గంగారావు, టి.కృష్ణ తదితరులతో కలసి పార్టీ కార్యాకలాపాల్లో పాల్గొన్నారన్నారు. దర్శకునిగా సినీరంగంలో విశిష్ట సేవలందించారని చెప్పారు. సినీనటి, డబ్బింగ్ ఆర్టిస్ట్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రత్య గాత్మ కవిగా, జర్నలిస్టుగా, సినీరచయితగా, దర్శకునిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

ఏఐటీయూసీ, రిక్షావర్కర్స్ యూనియన్ కార్మికులు

విశాలాంధ్ర-అద్దంకి : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ కెవిఎల్, ప్రసాద్ కేంద్రప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక బంగ్లారోడ్డు కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నాకు అధ్యక్షత వహించిన ఏఐటీయూసీ నాయకులు కెవిఎల్, ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో 32 మంది ప్రాణత్యాగాలతో సాధించు కున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా జరుగుతున్న విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటానికి ఏఐటీయూసీ పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ కర్మాగారాన్ని పథకం ప్రకారం సిక్‌చేసి బలహీనపర చాలని కుట్రలు చేస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మకపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను బలహీనపరచే చర్యలను విడనాడి పూర్తి సామర్థ్యంతో నడిపేందుకు సహకరించాలని, సొంత గనులను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రిక్షావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చిలకా ఏసు, కార్యదర్శి అరిగెల గురవయ్య, కోశాధికారి ఆకుల పిచ్చయ్య, వెంకట్రావు, ఎస్‌కె. మస్తాన్, నల్లయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల సంభవించిన భారీ వర్షాలు వరదల కారణంగా, నష్టపోయిన లోతట్టు ప్రాంత వరద బాధితులకు కేవిఎన్ ఫౌండేషన్ హైదరాబాద్ వారు మంగళవారం నిత్యవసర సరుకులు అందజేశారు.రేపల్లె మండలం లంకెవాని దిబ్బ గ్రామంలో అసిస్ట్ సంస్థ చిలకలూరి పేట వారి ఆధ్వర్యంలో కేవిఎన్ ఫౌండేషన్ సహకారంతో పాటు సనీత గుడు, హారన్ రామ చంద్రన్, ఆషా, పూర్ణిమ, సంగీత రాజు వారి సహకారంతో కృష్ణానది వరదల వలన భారీ వర్షాల కారణంగా పనులు లేక ఇబ్బందులు పడుతున్న 600 బెస్తవారి కుటుంబాల వారికి నిత్య వసరకులు కేజీలు, నూనె 1 కేజీ, కందిపప్పు 1 కేజీ, గోధుమ పిండి 1 కేజీ, సంతూర్ సబ్బులు 2 చొప్పున పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం.వి రామారావు, అనగాని శివప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మురళి, రాజశేఖర్, గ్రామ సర్పంచ్ చిలకలపూడి పాపారావు, అసిస్ట్ సంస్థ ఏరియా కో-ఆర్డినేటర్ ధారా వెంకట్రావు, ప్రోగ్రాం ఇన్‌ఛార్జి జి.కనకదుర్గ, రాణి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నైపుణ్యాల అభివృద్ధితో ఉద్యోగ అవకాశాలు

మాట్లాడుతున్న తమ్మాజీరావు

విశాలాంధ్ర-పర్చూరు: నిరుద్యోగ యువత నైపుణ్యాల అభివృద్ధితో ఉద్యోగాలు సాధించవచ్చునని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి తమ్మాజీరావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాలలో మంగళవారం ఉద్యోగమేళా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ కల్పనకు 5 కంపెనీలు ప్రతి నిధులు విచ్చేశారని, 64 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వారిలో 12 మందికి ఉద్యోగాలకు ఎంపిక చేశారని, మరో 26 మంది జాబితాను సిద్ధం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శేషుకుమారి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, సిబ్బంది హారిక, వినోద్, తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుదలకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు

- మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు

విశాలాంధ్ర - రేపల్లె : భారీ వర్షాలు వరదల కారణంగా గత పది రోజుల నుండి పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్యం క్షీణించడంతో నూతనంగా రేపల్లె మున్సిపల్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కాకర్ల సాంబశివరావు మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి యుద్ధ ప్రాతిపదికన శానిటేషన్ క్షీణించిన చోట శానిటరీ వర్కర్లతో శానిటేషన్ పనులను వేగవంతం చేశారు. పట్టణంలోని 28 వార్డుల్లో డ్రైనేజీలోని పూడికలను తొలగించి, చెత్తగొట్టలను ప్రొక్లైనర్ల ద్వారా ట్రాక్టర్లపై ఎత్తించి ఆపై అన్ని వార్డుల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ సురేంద్ర పర్యవేక్షణలో బ్లీచింగ్, సున్నం చల్లించినట్లు కమిషనర్ పేర్కొన్నారు.అలాగే పట్టణములోని పెద్ద కూరగాయల మార్కెట్, ఫ్రూట్ మార్కెట్‌లలో వచ్చిన వ్యర్థాలని ఎప్పటికప్పుడు డొక్కర్లపై డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నట్లు కమిషనర్ చెప్పారు.భారీ వర్షాలు వరదల కారణంగా రక్షిత మంచినీటి పథకం ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి పైపులైన్ల లీకలను పరిశీలించి తక్షణమే మరమత్తు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణములోని ప్రతి కుటుంబం రక్షిత మంచినీటి పథకం పైపుల ద్వారా సరఫరా చేస్తున్న నీరు భారీ వర్షాలు, వరదలకు కలుషితమై ఉన్నది కనుక ఈ నీటిని కాశి చల్లార్చి ఆ నీటిని తాగాలని కమిషనర్ పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పట్టణంలో విచ్చలవిడిగా సంచరిస్తున్న పందులు, వీధి కుక్కలు, ఆవుల బెడదను శాశ్వతంగా పరిష్కరించ దానికి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన వివరించారు. రేపల్లె పురపాలక సంఘంలో పనిచేస్తున్న సానిటరీ వర్కర్లు, సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, వారికి అప్పగించిన పనులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పనులను వేగవంతం చేయాలన్నారు.పురపాలక సంఘ పరిధిలో గృహాలు నిర్మిస్తున్న యజమానులు రేపల్లె మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద నుండి హౌస్ ప్లానింగ్ తీసుకోవాలని, ఎలాంటి టౌన్ ప్లానింగ్ లేకుండా గృహాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రేపల్లె పురపాలక సంఘంలో ఉన్న గృహాలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య, వ్యాపారస్తులు, సకాలంలో ఇంటి పన్ను, షాపు పన్ను మంచినీటి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి దోహదపడాలన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే,రాష్ట్ర రెవెన్యూ స్టాంపుల రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రేపల్లె పురపాలక సంఘ చైర్ పర్సన్ కట్ట మంగ,రేపల్లె మున్సిపల్ కోఆప్షన్,కౌన్సిల్ సభ్యుల సహకారంతో పల్లె పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పట్టణ ప్రజలు సహకరించాలని కమిషనర్ ఆకర్ల సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-వేటపాలెం : మండలం పరిధిలోని దేశాయి పేట రైతు సేవ కేంద్రంలో మేలైన యాజమాన్య పద్ధతుల అను సంధానంతో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా వరి పంట నారువేసిన రైతుల పొలాలను మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి విత్తనానికి మోనోక్రోటో ఫాస్ లేదా కార్బన్‌డిజం 2 గ్రా/1 కేజీ సుడోమోనస్ ఫ్లోరిసెన్స్ 8 గ్రా/1 కేజీ విత్తనానికి విత్తన శుద్ధి చేయడంవలన ముందుగా వచ్చే తెగుళ్ల నుండి నారును రక్షిస్తుందని తెలియజేశారు. నాట్లు వేసేముందు వరి నారు చివర్లను తుంచి నాటుడవలన ఆకు ముడత, కాండం తొలిచిపురుగు వంటి పురుగుల గ్రుడ్లను నాశనం చేయవచ్చని, అలాగే 5కేజీల యూరియాను,2 కేజీ ఎస్ఎస్‌పీ, 2 కేజీల ఎంటపీను వేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి.కావ్య, జె.సెరీనా రాజ్,ఎం.సునీల్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

సమతుల్య పౌష్టికాహారం అందించాలి

విశాలాంధ్ర-పర్చూరు : గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు సమతుల్య పౌష్టికాహారం అందించాలని పర్చూరు సీడీపీఓ సుభద్రాదేవి అన్నారు. అప్పుడే ఆరోగ్య వంతమైన సమాజం ఏర్పడుతుందని ఆమె గుర్తు చేశారు.మంగళవారం వీరన్న పాలెం-5 అంగన్వాడీ కేంద్రంలో జరిగిన పౌష్టికాహార మాసోత్స వాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.సమతుల ఆహారానికి సంబంధించి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. పౌష్టికాహారం గురించి ప్రదర్శన నిర్వహించి అందరికి అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో చెరుకూరు సెక్టార్ సూపర్వైజర్ రాధా, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు

చైర్మన్ కట్టమంగ పుష్పగుచ్చం అందజేత

విశాలాంధ్ర-రేపల్లె : రేపల్లె మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కాకర్ల సాంబశివరావు మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి కౌన్సిలర్లు,తాను పూర్తిగా సహకరిస్తానని చైర్మన్, కమిషనర్‌కు తెలిపారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహాయ సహకారాలు కౌన్సిల్ ద్వారా అందిస్తామని కమిషనర్‌కు చైర్‌పర్సన్‌కు తెలిపారు. చైర్ పర్సన్‌కు కమిషనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-నిజాంపట్నం : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిజాం పట్నం గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకునిని దర్శించుకునేందుకు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డును వేలం పాట నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి మంగళవారం నిజాంపట్నం గ్రామం లోని పురవీధుల్లో మేళా తాళాలతో, డీజే పాటలతో సందడి చేస్తూ ఊరేగింపుగా వినాయకుని విగ్రహ నిమజ్జనానికి తరలి వెళ్లారు. ఏకలవ్య యూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కనకయ్య సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-పర్చూరు: కామ్రేడ్ కృష్ణంశెట్టి కనకయ్య సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలో మంగళవారం కనకయ్య 9వ వర్ధంతిని పురస్కరించుకొని సంస్మరణ సభ జరిగింది. బాలికల విద్యను ప్రోత్సహిస్తూ పాఠశాలను స్థాపించారని, విద్యాభివృద్ధి సంఘం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషిచేశారని వక్తలు తెలిపారు. దీనికి ముందు పాఠశాల వద్ద ఉన్న కనకయ్య విగ్రహానికి పూలతో నివాళులర్పించారు. లక్ష్మీపురం వద్ద ఉన్న కనకయ్య స్థూపం వద్ద జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో కనకయ్య కుటుంబ సభ్యులు పార్వతి, అజయ్‌బాబు, క్రాంతి, వక్తలు ఉప్పుటూరు మురళీకృష్ణ, కారుమూరి సీతారామయ్య, కె.రామకోటేశ్వరరావు, షేక్ అహ్మద్‌బాషా, చింతగుంట శ్రీనివాసరావు, కాసాఅశోక్, కొల్లాహనుమంతరావు, కె.రమేష్, ఉన్నారు.

వరద బాధితులకు వికలాంగుల సేవ సంక్షేమ సంఘం విరాళం అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : అరుణ శ్రీ వికలాంగుల సేవ సంక్షేమ సంఘం రేపల్లె వారు వరద బాధితుల సహాయార్థం రూ.10వేలు టీడీపీ నాయకులు అనగాని శివప్రసాద్‌కు మంగళవారం అంద చేయడం జరిగిందని అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులు జానంమురళీకృష్ణ ప్రధాన కార్యదర్శి ఆలపాటి మధుసూదన్ రావులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణశ్రీ వికలాంగుల సేవా సంక్షేమ సంఘం సభ్యులు మేక ఉమా మహే శ్వరరావు, మస్తాన్‌వలి, రంగారావు, గాదే వెంకట కృష్ణారావు, మాస్టారు గోపి, ఎస్.పాములు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు రోటరీ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆపద్బంధు పథకం ద్వారా వరద బాధితులకు రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి పిలుపుమేరకు మంగళవారం స్థానిక రోటరీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి సభ్యుల నుండి వసూలు చేసిన రూ.57,000 వేల చెక్కును రోటరీ అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీకి అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళి సుధాకర్ రావు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, దేవ పాలన,ఇది మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మార్టూరు : మార్టూరు గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న జనరాజుపల్లి నాగేశ్వరరావు కుమార్తె అయిన గడ్డం రత్నకుమారి పక్షవాతంతో బాధపడుతూ రెండు కాళ్లు, నడుము పనిచేయక అన్ని పనులు మంచానికి పరిమితమైనది. ఆమెకు ఒక అమ్మాయి ఒక అబ్బాయి ఇద్దరూ సంతానం.వీరందరి పోషన వృద్ధాప్యంలో ఉన్న బాధితురాలి తల్లిదండ్రులుపై ఆధారపడి ఉందన్నారు. కావున మార్టూరు గ్రామంలోని హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధ్యక్షులు రూ.5000లు ఆర్థిక సహాయం చేశారు. మరో దాత స్పందించి 25 కిలోల బియ్యం బస్తా అందజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదం వల్లి కమిటీ సభ్యులు కే. హరిబాబు (రిటైర్ ఎస్.ఐ) పుట్ట అయ్యప్ప స్వామి, ముల్లా సైదా, షేక్ హబీబా, శిల్పి కోటేశ్వర రావు మినగంటి పోతురాజు, బొల్లాపల్లి పౌలు, అమిర్ భాష, ఎస్.కె కాలేశా, షేక్ ఫారుక్ పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : భారీ వర్షాలు వరదలతో రేపల్లె తీర ప్రాంత డెల్టా రైతాంగం వేసిన వరి పంటలు, వాణిజ్య పంటలు వరదలకు మునిగి పోవటమే కాకుండా వ్యవసాయ కూలీల ఉపాధిని కూడా ఈ భారీ వర్షాలు, వరదలు హరించి వేశాయని ప్రభుత్వం వెంటనే రైతు కూలీలను ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ రేపల్లె డివిజన్ నాయకులు మర్రివాడ వెంకట్రావు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం కార్యవర్గ సభ్యులు బొల్లెమంత సాంబశివ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కృష్ణనది వరదల వల్ల కొల్లూరు, భట్టిప్రోలు మండలాల లంక గ్రామాల్లో రైతాంగం వేసిన వాణిజ్య పంటలన్నీ నీట మునిగి దెబ్బ తిన్నాయనీ, వరద వచ్చి ఎనిమిది రోజులైనా పూర్తిగా గ్రామాల్లో వరద నీరు పోలేదు, పంట చేలన్నీ బురదతో నిండి వరద నీటిలో ముంపుకు గురై ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు నెలలకు సరిపడా అన్ని రకాల నిత్యావసర వస్తువులను తక్షణం అందించాలని 10వేల ఆర్థిక సహాయం చేయాలని, దెబ్బతిన్న గృహాల మరమ్మతులకు, ఇంట్లో పేరుకు పోయిన వండ్రు మట్టి తొలగించటానికి, తిరిగి అవసరమైన వస్తువులు సమకూర్చుకోవటానికి ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందించాలనీ, లంక గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యే దాకా కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని, వరద బాధితులు అంటు రోగాల బారిన పడకుండా వైద్య సేవలు అందించి అవసరమై మందులు ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



నేడు లంక గ్రామాలలో కేంద్ర బృందం పర్యటన

- జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : వరద ముంపునకు గురైన కృష్ణా నది లంక గ్రామాలలో కేంద్ర బృందం బుధవారం పర్యటిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కేంద్ర బృందం పర్యటన ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ మంగళవారం లంక గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. కేంద్ర బృందం ఏ ప్రాంతాల్లో పర్యటిస్తుందో పరిశీలిం చారు. వేమూరు, కొల్లూరు, రేపల్లె, బట్టిప్రోలు మండలాల్లోని గ్రామాలలో దెబ్బతిన్న గృహాలు, పంటలను ఆయన పరిశీలించారు.తరచూ ముంపు నకు గురవుతున్న సుగుణలంక చప్టా దిగువకు ఉండడంతో పరిశీలించారు. ఈపురులంకలో ఇప్పటికీ నీళ్లలోనే ఉండి పూర్తిగా దెబ్బతిన్న అరటి, పసుపు, బూడిద గుమ్మడి పంటలను పరిశీలించారు. అరవింద వారధిలో నీటి ప్రవాహం, సమీపంలోనే కృష్ణా నది గట్టుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఆవులువారిపాలెంలో పూర్తిగా దెబ్బతిని మునిగిపోయిన కొల్లూరు రాధా కృష్ణమూర్తి గృహాన్ని పరిశీలించారు.ఇంట్లోకి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సహాయక చర్యలు అందుతాయని హామీ ఇచ్చారు.వరద దాటికి కరకట్ట బలహీనపడి లీక్ అవుతున్న ఓలేరు కరకట్ట పల్లెపాలెం, ఓలేరు తూర్పు పల్లెపాలెం కరకట్టలను పరిశీలించారు.రేపల్లె మండలం రావిఅనంతవరం కరకట్టలను పరిశీలించారు. భట్టిప్రోలు మండలం కనగాల ప్రధాన కాలువ పక్కనే నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించారు.పంటలు సాగు చేస్తూ నష్టపోయిన వారందరిని సర్వేలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.నీట మునిగిన పంటలు, గృహాలన్నిటికీ నష్టపరిహారం అందించాలని ఆయన సూచిం చారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి నష్టం అంచనాలను నమోదు చేసుకోవాలని ఆదేశించారు. వరద విపత్తుతో ముంపునకు గురైన లంక గ్రామాలలోని ప్రజలను ప్రభుత్వం ఆదుకుం టుందన్నారు.ఈ-క్రాప్‌లో పంటలు నమోదు కాకపోయినప్పటికీ నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలను సైతం సర్వే బృందాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,రేపల్లె,చీరాల ఆర్డీవోలు హేలా షారోన్, సూర్యనారాయణరెడ్డి, ఆయాశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాల పరిశీలన

విశాలాంధ్ర-చీరాల రూరల్ : మండలం పరిధిలోని బుర్లవారి పాలెం కరకట్ట భూముల్లో జరుగుతున్న ఇసుక తవ్వకాలను మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇసుక అక్రమ తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు తీశారు. తవ్వకాలకు సంబంధించిన ఆధారాలను, నివేదికను ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ సూర్య నారాయణ, ఎం.ఆర్.ఓ.కె గోపీకృష్ణ,మైనింగ్, రెవిన్యూ ఆర్‌ఐలు రాజు,శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు రూ.10 వేలు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల నియోజకవర్గ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి రూ.10 వేలు నగదును గోకరాజు నల్లిబోయినవారిపాలెంలో రెడ్ల రామ మందిరములో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల ఆలయ ఉత్సవ కమిటీ వారికి గ్రామ పెద్దల సమక్షంలో గాదె యువ సేనా నాయకులు దేగల రవిరెడ్డి అందజేశారు.

వరద బాధితులకు శంభో యోగ సాధకులు సేవా తత్పరత

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు మేము సైతం సహాయం చేస్తామంటూ రేపల్లెలోని శంభో యోగసాధకులు సేవా తత్పర్తను చాటారు.శంభో గురూజీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నడపబడుతున్న శంభో యోగ ఫౌండేషన్ యోగ సాధకులు పెసర్లంకలోని పల్లె పాలెం వరద బాధితులకు దుప్పట్లు, చీరలు, వంట సామాగ్రి వస్తువులు, సబ్బులు, షాంపూలు, టవల్స్, దోమలకడ్డీలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శంభో యోగ ద్వారా మానసిక ప్రశాంతత,ఈర్ష ద్వేషాలను పారద్రోలుతూ సంఘీభావం పెంపొందించు శ్రీకాంత్ గురూజీ ద్వారా యోగ సాధకులు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు అనంతలక్ష్మి, పద్మ, నిర్మల, సునీత, ఝాన్సీ లక్ష్మి, ఊర్మిళా శోభ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో యువకుడు మృతి

విశాలాంధ్ర-కంభం : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తోటి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అర్బన్ కాలనీకి చెందిన దూదేకుల ఖలీల్ తండ్రి మస్తాన్ (30) అనే యువకుడు శీలం వీధిలోని ఒక ఇంటిలో టైల్స్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవడంతో గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, పిల్లవాడు కలరు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చివరి భూములకు నీరు అందటమే లక్ష్యం : ఎమ్మెల్యే ఏలూరి

- అన్నదాతల అభ్యర్థన... స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి
- ఆర్ బి ఛానల్ కాలువ పూడిక తీత పనులు
- హర్షం వ్యక్తం చేసిన ఆయకట్టు రైతాంగం

విశాలాంధ్ర - మార్టూరు : రైతుల అభ్యర్థనకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పందించారు. చిన్నగంజాం మండల పరిధిలోని ఆర్బి ఛానల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి చివరి భూములకు సైతం నీరందేలా చర్యలు చేపట్టారు. దీంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంతరావూరు లాకుల నుంచి కడవకుదురు వరకు ఉన్న రాజు బంగారు పాలెం కాలువ (ఆర్బి ఛానల్)లో గుర్రపు డెక్క తో నిండి పోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకెళ్లారు. చివరి భూములకు నీరు రాక పోవడంతో గత ఐదేళ్లుగా పంట భూములన్నీ బీడుగా మారాయని, వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయని, కాలువ మరమ్మత్తులు(పూడిక) తీయించాలని సంతరావూరు, కడవకుదురు గ్రామాల రైతులు కోరారు. సంతరావూరు లాకుల నుంచి కడవకుదురు వరకు ఉన్న రాజు బంగారు పాలెం కాలువ (ఆర్బి ఛానల్)లో ఐదేళ్లుగా గుర్రపు డెక్క పిచ్చి మొక్కలు, పేరుకపోయాయని వివరించారు. కాలువ అడుగు భాగంలో ఉన్న ఇసుక మేటలు వేయడంతో చివర భూములకు నీరు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు పండే భూములు సైతం నీరు లేక బీటలు వారుతున్నాయని చెప్పారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి జలవనుల శాఖ అధికారులతో మాట్లాడి కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ(కడ) ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నిధులతో రూ.5 లక్షలతో ఆర్ బి చానల్లో పేరుకు పోయిన గుర్రపు డెక్క,పిచ్చి మొక్కలు, ఇసుక మేటలను తొలగించి చివరి భూములకు సైతం నీరు పారేలా యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. దీంతో చివరి భూములకు సైతం కాలువలో నీరు కలకలలాడింది. రైతులు సమస్యను ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే ఆగ మేఘాల మీద పనులు మొదలుపెట్టించారు. వారం రోజుల్లోనే ఏడు కిలోమీటర్ల మేర ఆర్ బి చానల్ను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. రైతు సమస్యలు తెలిసిన రైతు బాంధవుడుగా ఎమ్మెల్యే ఏలూరి సమస్యను తక్షణమే పరిష్కరించాలని రైతులు ఆనంద వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఏలూరికి కృషితో వెయ్యి ఎకరాలు భూమి సాగులోకి వస్తుందని రైతులు పేర్కొన్నారు.

వరద బాధితులకు ట్రూత్ మినిస్ట్రీస్ సాయం

విశాలాంధ్ర - వేమూరు : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాయి. అందులో భాగంగా వేమూరు నియోజకవర్గం బూతుమల్లి గ్రామానికి చెందిన ట్రూత్ మినిస్ట్రీస్ పీఈఎస్ ప్రియాంక ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం, మంచినీరు కూరగాయలు, గుడ్లు అందించేందుకు మంగళవారం ట్రూత్ మినిస్ట్రీస్ సంస్థ కార్యాలయం నుండి విజయవాడ వరద బాధితులకు తమ సహాయం అందించేందుకు బయలుదేరి వెళ్లారు. సంస్థ ప్రతినిధి పాలపర్తి ఐజాక్ మాట్లాడుతూ ట్రూత్ మినిస్ట్రీస్ ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. విపత్తుల సమయంలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో డి.రజనీకాంత్, జాకబ్, రిచ్ అండ్ మోడ్రన్ స్కూల్ టీచర్స్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకుంటున్న గణపతి విగ్రహం



విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాలలో ఉన్న మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. మన దేశంలో కేరళ రాష్ట్రంలో ఉన్న తిరువనంతపురం అనంత పద్మనాభ స్వామి వారి కళాకృతిలో ఈ అనంత పద్మనాభ గణపతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. విశేష రూపంలో అలరిస్తున్న గణపతిని దర్శించుకోవడానికి భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. కమిటీ సభ్యులు భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందిస్తున్నారు. గణపతిని అనంత పద్మనాభ స్వామి రూపంలో ఏర్పాటు చేయడం చీరాలలో ఇదే మొదటి సారి అన్నారు. నవరాత్రులలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

వరద బాధితులకు హోలీక్రాస్ స్కూల్ సాయం

విశాలాంధ్ర - బాపట్ల : వరద ముంపుకు గురైన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని బాపట్ల హోలీక్రాస్ స్కూల్ కరస్పాండెంట్ జెస్సింత, తెలిపారు. విజయవాడలోని వరదముంపుకు గురైన కృష్ణలంక, వైఎస్సార్కాలనీ, సింగ్నగర్ ప్రాంతాల్లో హోలీక్రాస్ స్కూల్ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర సరుకులు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఆమె వెంట స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బస్సు నుండి జారిపడి క్లీనర్ మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : బస్సు నుండి జారిపడి క్లీనర్ త్రిలోచన ఠాకూర్ (50) మృతి చెందిన ఘటన మండలంలోని వెల్లంపల్లి గ్రామం వద్ద మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. బస్సులో వున్న ప్రయాణీకులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన యాత్రికుల బస్సును ఒరిస్సా రాష్ట్రంలోని చెందిన కొందరు బుక్ చేసుకున్నారు. అయితే త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి సమీపంలోకి వచ్చే సరికి క్లీనర్ బస్ నుండి జారి క్రిందకు పడిపోయాడు. అది గమనించిన కొందరు ప్రయాణి కులు క్రింద పడ్డారని చెప్పడంతో అందరూ క్రిందకు దిగి చూశారు. 108కు ప్రయాణీకులు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది అప్పటికే త్రిలోచన ఠాకూర్ మృతి చెందారని తెలిపారు. త్రిపురాం తకం మండల యస్ ఐ శివ బసవరాజు విషయం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

రిటైర్ ఉద్యోగి పెద్దన్న మృతి

విశాలాంధ్ర-పొదిలి : పొదిలి పట్టణంలోని విశ్వనాథపురం రెండవ లైన్లో పశువైద్యశాలలో అటెండర్గా పనిచేసే రిటైర్డ్ అయిన బొజ్జ పెద్దన్న(81) మృతి చెందారు. ఈయన మంగళవారం తెల్లవారు జామున గుండె నొప్పి రావడం తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొనకనమిట్ల, పెదారికట్ల గొట్లగట్టు, పశువైద్యశాలలో అటెండర్గా పనిచేసి రిటైర్ అయ్యారు. ఈయనకు భార్య ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు. పెద్దన్న మరణ వార్త తెలుసుకన్నా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం ఈ ఎఫ్ నాయకులు సభ్యులు పలు ఉపాధ్యాయులు పెద్దన్న మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.

గుదే రాజారావుకు దళిత వీర్ అవార్డు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : చుండూరు దళిత పల్లె వీరుడు కొమెర్ల అనిల్ కుమార్ 33వ స్మారక సభను దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కొరివి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గుంటూరు టౌన్ అరండల్ పేటలోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. దళిత పల్లె వీరుల అవార్డుల కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా దళిత వీర్ అవార్డు 2024 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత గుదే రాజారావుకి అందజేశారు.

కాకర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మద్దిపూడి : మండలంలోని కాకర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ని కనిగిరి డిప్యూటీఓ చంద్రమౌళేశ్వరరావు మంగళవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు తగిన కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ విగ్రహం ఊరేగింపు

విశాలాంధ్ర-మద్దిపూడి : మద్దిపూడి గ్రామంలో రెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మంగళవారం యువకులు గ్రామంలో భారీగా ఊరేగించి ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలో పడమటి బజార్ లోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాన్ని పలు వీధుల్లో ఊరేగించి యువకులు గులాములు కొట్టుకుంటూ కోలాహలంగా సముద్రానికి నిమజ్జనం నిమిత్తమై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డువేలం పాటలో గ్రామానికి చెందిన వాక వెంకట నరసింహారెడ్డి 33 వేల రూపాయలకు లడ్డు పాటను అత్యధికంగా పాడి లడ్డును కైవసం చేసుకున్నాడు.

వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల మండలం వెదుళ్ళపల్లి వృక్షనగర్ ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాతం సౌజన్య వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. రేపల్లె మండలం పల్లెపాలెం వరద ప్రభావిత ప్రాంతాలలో ఉన్న వరద బాధితులు 450 మందికి వెజిటేబుల్ బిర్యాని ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యాతం సౌజన్య మాట్లాడుతూ వరదల కారణంగా సర్వం కోల్పోయిన వరద బాధితులకు ఆదుకోవటం మన కనీస ధర్మం అని మనుషులను మానవత్వంతో మనుషులే ఆదుకోవాలని ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. స్వచ్ఛంద సేవ సంస్థలు సేవ భావం కలిగిన వారు వరద బాధితులకు సహాయం చేయాలని కోరారు.

తాడేరుపల్లి రోడ్డులో చిల్లచెట్ల తొలగింపు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని తాడేరువారిపల్లి నుండి మరపగుంట్ల పోయే రోడ్డులోని చర్చి వరకు తారు రోడ్డులోని చర్చి వద్దకు తారు రోడ్డుకి ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు ప్రజల, వాహన శోధకులకు వచ్చి పోయేటప్పుడు మోహానికి తగులుతుండడంతో ప్రజల ఇచ్చిన ఫిర్యాదుతో మంగళవారం స్పందించి వెంటనే జెసిబి ని ఏర్పాటు చేసి చిల్ల చెట్లను తొలగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా చిల్ల చెట్లను తొలగించడం జరిగిందని తెలిపారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాలలో వాణిజ్య పంటలను కోల్పోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పి.నాగాంజనేయులు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు గొట్టుముక్కల బాలాజీలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. మంగళవారం భట్టిప్రోలు మండలంలోని పెదపులివర్రు, చింతమోటు గ్రామాలలో వరద ముంపుకు గురై దెబ్బతిన పంటలను పరిశీలించారు. అనంతరం నాగాంజనేయులు, బాలాజీలు మాట్లాడుతూ లక్షలాది రూ. పెట్టుబడులు పెట్టిపండించిన పంటలు చేతికి వస్తున్న తరుణంలో వచ్చిన వరదలు పంటలను తుడిచిపెట్టుకు పోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ వేమూరు నియోజకవర్గ కార్యదర్శి బండారు శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు విఘ్నమొలకల శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు, రైతులు కొసరాజు సతీష్, కొమ్మినేని శ్రీమన్నారాయణలు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత పొలు మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో సీపీఐ సీనియర్ నాయకుడు పత్రా పొలు 81 మంగళవారం కన్నుమూశారు. ఈయన కొంత అనారోగ్యంతో ఉండి మృతి చెందినట్లు కుమారైలు తెలిపారు. ఈయనకు ఇద్దరు కుమారైలు ఉన్నారు. పొలు మరణ వార్త తెలుసుకున్న మార్కాపురం నియోజకవర్గ సీపీఐ ఇన్‌ఛార్జ్ అందే నాసరయ్య సీపీఐ నాయకులు పొలు మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలిపారు. సీపీఐ ఇన్‌ఛార్జ్ నాసరయ్య మాట్లాడుతూ పొలు, గుజ్జుల ఎలమందరెడ్డి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సానికొమ్ము కాశిరెడ్డిలతో కలిసి పోరాటాలు, ఉద్యమాలు చేశారని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారని సీపీఐ కార్యక్రమాలు అంటే సీపీఐ జెండా పట్టుకొని ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. ఈయనతో పాటు సీపీఐ నాయకులు సిగినం వెంకటేశ్వర్లు, పివి కొండయ్య, సీహెచ్ పెద్ద సిద్ధయ్య, సూరవరపు వెలుగొండ రెడ్డి పత్రా పిచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు తమ అనుచరులతో కలిసి మంగళవారం తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల వెంట టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున రావు దంపతులు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య, పార్టీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి తదితరులు వున్నారు.

వరద బాధితులను ఆదుకోవడానికి
స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : వరద బాధితులను ఆదుకోవడం శుభ పరిణామమని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. హార్వెస్ట్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో కొల్లూరు మండలం చింతల లంక, పెదలంక గ్రామాలలో 700 కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొల్లూరు మండలంలో జరిగింది. వరదల్లో నీటమునిగిన గృహాల కుటుంబాలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కలెక్టర్ చెప్పారు. వందలాది కుటుంబా లకు హార్వెస్ట్ ఇండియా సంస్థ నిత్యావసర సరకులు అందించడం అభినందనీయమ న్నారు. గుంటూరు జిల్లా ఛైర్ పర్సన్ కత్తెర హెన్నీ క్రిస్టీనా, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు వరద బాధితులను పరామర్శించడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో పనిచేస్తున్నారన్నారు. ఆయన పుట్టిన రోజును వరద బాధితుల మధ్య జరుపు కోవడం అభినందనీయమన్నారు. వరద బాధితులను హార్వెస్ట్ ఇండియా ఆదుకోవడం ప్రశంసనీయమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. గత 30 సంవత్సరాలకు పైగా హార్వెస్ట్ ఇండియా సంస్థ ద్వారా పేదలైన వృద్ధులు, వితంతువులు, అనాథలకు ఎంతో సేవ చేస్తున్నారన్నారు. లంక గ్రామాల్లో ఎప్పుడు ప్రకృతి వైపరీత్యాలు సంభవిం చిన హార్వెస్ట్ ఇండియా ముందుండి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. లంక గ్రామాల్లో వరదలు వస్తే నిత్యవసరాలు, ఔషధాలు పంపిణీ చేసి తమ వంతు సహకారం అందిస్తున్నట్టు హార్వెస్ట్ ఇండియా అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయ కులు డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, మైనే మురళి కృష్ణ, సుద్దపల్లి నాగరాజు, పాస్టర్ పల్లె ప్రకాష్, పాస్టర్ ప్రసాద్, శౌరి, పరంజ్యోతి, వరప్రసాద్, కొండముది బోసు, పాస్టర్ రవీంద్ర, కెవిస్కె టీం పాల్గొన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయస్థాయి క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రిజర్వ్ బ్యాంక్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నదని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని విజయం సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ విద్యార్థులకు తెలిపారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్సఫరేషన్, కర్నూలు వారి ఆధ్వర్యంలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్విజ్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు సి.హెచ్ ఏహెజ్వేలు మాట్లాడుతూ మొత్తం 23 అంశాలపై ఆన్లైన్ ద్వారా క్విజ్ కార్యక్రమం జరుగుతుందని విద్యార్థులు ఈ నెల 17వ తేదీ సాయంత్రంలోగా ఇద్దరితో కూడిన జట్టుగా సిద్ధమై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని 19 వతేదీ నుండి 21 వతేదీ లమధ్య ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటలలోపు ఎప్పుడైనా ఏరోజైన జట్టు ఆన్లైన్ ద్వారా వారికి ఇవ్వబడిన యూజర్ ఐడి పాస్వర్డ్ లాగిన్ అయ్యి రాష్ట్ర జోనల్ లేదా నేషనల్ స్థాయిలలో ఏదైన ఒక ఆప్షన్ ఎంచుకొని ఇవ్వబడిన 36 ప్రశ్నలకు జవాబులు 15 నిమిషాలలో పూర్తి చేయాలని నిర్వాహకులు ఏహెజ్వేలు అన్నారు. సందేహాల నివృత్తికి నేరుగా 8790045818 కు కాల్ చేయవచ్చని ఏహెజ్వేలు అన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 2 లక్షలు, 1.5 లక్షలు, 1 లక్ష కాగా జోనల్ లేక జాతీయ స్థాయిలలో గెలుపును కైవసం చేసుకున్న వారికి లక్షలలో నగదు బహుమతులు ఉండటం విశేషమని విద్యార్థులు ఈ సదవకాశాన్ని 'వినియోగించు కుని విజయం సాధించాలని కె. మధుసూదన్ అన్నారు. పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ యమ్. శేషకుమార్ పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టర్‌ను కలిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు ఉత్తమ టీచర్లను సన్మానించే కార్యక్రమ ంలో భాగంగా మంగళ వారం తిరుపతి కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లును కలిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు కలి శారు. ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి భారత రత్న ఇవ్వాలనే ప్రచారంలో భాగంగా తిరుపతి కలెక్టర్ డాక్టర్ యస్ వెంకటేశ్వ ర్లును కలిసి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటం అందించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గిద్దలూరు తాలూకాలోని ఉత్తమ టీచర్ల సత్కారానికి రావాలని కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి మునెయ్య పాల్గొన్నారు.

కుల నిర్మూలనతోనే దేశాభివృద్ధి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : కుల నిర్మూలన జరిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, బీజేపీ పాలనలో రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉన్నదని ఓ.నల్లప్ప కెవిపియస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా శిక్షణా తరగతులు మంగళవారం స్థానిక ఎన్జీవో హోమ్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలతో కూడిన నీలి పతకాన్ని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు ఆవిష్కరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా ఓ.నల్లప్ప కెవిపియస్ రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ దేశాభివృద్ధికి ఆటంకంగా మారిన కులం నిర్మూలన జరిగితేనే దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్తుందన్నారు. పాలకులు కులాన్ని ఓటు బ్యాంకుగా మార్చు కుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. అంటరాని తనానికి, అణచివేతకు, కులవివక్ష వ్యతిరేకంగా పోరాడే సంఘం కెవిపిఎస్ అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కులవివక్ష రూపాలను బహిరంగపరచి ప్రభుత్వా లను కదిలించిన ఘనత కెవిపిఎస్ కు ఉన్నదని కొనియాడారు. దళితులను ఐక్యం చేస్తూ పోరాటాలు చెయ్యడం అభినందనీయం అన్నారు. వర్గీకరణ అంశంపై అనుకూల, ప్రతికూల వాదనలు మాట్లాడే వారు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఎందుకు మాట్లాడటం లేదన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు దళితులను, రిజర్వేషన్లను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని ఏనాడూ వీళ్ళు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో సిఐటీయూ డి.సోమయ్య, డి.కె. యమ్ రఫీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి బాల నాగయ్య కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జేసురత్నం, జిల్లా కమిటీ సభ్యులు పి.రాజశేఖర్, జి.విక్టర్, కె.నరేష్ పాల్గొన్నారు.

శ్రీ నారాయణ స్వామి హుండీ ఆదాయం రూ. 14,67,749

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు పంచాయితీలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంలో మంగళవారం ఉదయం దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్స్పెక్టర్ జి.ఏ.సత్యానారాయణ వారి పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారా యణ, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబుల సమక్షంలో శ్రీ స్వామి వారి హుండి లెక్కింపు జరిగింది. తేది. 24.06.2024 నుండి తేది. 10.09.2024 వరకు గాను మెయిన్ హుండీల ద్వారా రూ. 13,89,526/- లు, అన్నదానము హుండీల ద్వారా రూ. 78,223/-లు మొత్తంగా రూ. 14,67,749/- లు ఆదాయము వచ్చినవి. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరావు, పాలపర్తి నారాయణరావు, ఆలయ అర్చకులు, గ్రామస్తులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.